Registered No. HSE/49 [Price : ₹. 2-70 Paise.

# తెలంగాణ రాజపత్రము

# THE TELANGANA GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 2] HYDERABAD, TUESDAY, NOVEMBER 25, 2014.

## TELANGANA BILLS

## TELANGANA LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Telangana Legislative Assembly on 25th November, 2014.

### L.A. BILL No. 2 OF 2014.

**A BILL TO PROVIDE SPEEDY PROCESSING FOR ISSUE OF VARIOUS LICENSES, CLEARANCES AND CERTIFICATES REQUIRED FOR SETTING UP OF INDUSTRIAL UNDERTAKINGS FOR THE PROMOTION OF INDUSTRIAL DEVELOPMENT AND ALSO TO PROVIDE FOR AN INVESTOR FRIENDLY ENVIRONMENT IN THE STATE OF TELANGANA AND FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTAL THERETO.**

Whereas, it is expedient to provide for speedy implementation of industrial and other projects in the State,

by providing single point clearances to promoters and to ensure early commercial production of such projects;

Be it enacted by the legislature of the State of Telangana in the Sixty-fifth Year of the Republic of India as follows:-

## CHAPTER – I

## PRELIMINARY

**Short title, Extent and commencement.**

1. (1) This Act may be called the "**TELANGANA STATE INDUSTRIAL PROJECT APPROVAL AND SELF CERTIFICATION SYSTEM (TS- iPASS) ACT, 2014**".

(2) It extends to the whole of the State of Telangana

(3) It shall come into force on such date as the State Government may by notification in the Telangana State Gazette, appoint.

**Definitions.**

(2) In this Act, unless the context, otherwise requires,

(1) "Clearances" means grant or issue of no-objection certificate, allotments, consents, approvals, permissions, registrations, enrollments, licences and the like, by any competent authority or authorities in connection with the setting up of an industrial undertaking in the State of Telangana and shall include all such clearances required till the industrial undertaking starts commercial production;

(2) "Competent Authority" means any department or agency of the Government, Authorized Agency, Gram Panchayat, Municipality or other local body, which are entrusted with the powers and responsibilities to grant or issue clearances;

(3) "District Committee" means the "**District TS-iPASS Committee**" constituted under Section 3;

(4) "Government" means the Government of Telangana;

(5) "Industrial Undertaking" means an undertaking engaged in manufacturing or processing or both or providing service or doing any other business or commercial activity as may be specified by the State Government;

(6) "Check List" means the list of documents to be furnished by the applicant with Common Application Form(CAF);

(7) Pre–Scrutiny means examination of applications to see the completeness of CAF along with Check Slip by all means , prior to issue of acknowledgement by the Nodal Agency;

(8) "Nodal Agency" means the agency notified at the State level or at the District level under Section 5;

(9) "Notification" means a notification published in the Telangana Gazette and the word 'notified' should be construed accordingly;

(10) "Prescribed' means prescribed by rules made under this Act;

(11) **"Right to Clearances under TS-iPASS"** means a system bestowed for clearances, same as in the lines of Right to Information Act, which enables imposing of penal action on officers responsible for delay ;

(12) "State Committee" means the **"State TS-iPASS Committee"**constituted under Section 4.

## CHAPTER – II

## CONSTITUTION, POWERS AND FUNCTIONS OF THE DISTRICT COMMITTEES, STATE COMMITTEE AND NODAL AGENCIES

**Constitution, powers and functions of District Committee.**

**3.** (1) The State Government may, by notifications; constitute a **"District TS-iPASS Committee"** for each district, which shall consist of the District Collector as the Chairman, Joint Collector as Vice-Chairman and District Level/ Regional Level officials of relevant departments as members for such term as may be specified in the notification.

(2) The District Committee shall be the Competent Authority at the district level and exercise the following powers and perform the following functions namely:-

(i) to meet at such times and places as the Chairman of the Committee may decide and shall transact business as per the procedure as may prescribed;

(ii) to receive applications for all clearances for setting up industrial units with proposed investment up to the amount notified under Section 17;

(iii) to inform the applicant of the date on which the application was received by the competent authority, department wise date by which the approvals should be accorded and date on which such application may be deemed to have been approved in the case of deemed approval;

(iv) to review and monitor the processing of applications by the competent authorities and to forward the orders of the competent authorities to the applicant;

(v) to forward cases with remarks and relevant documents to the State Committee for decision under Section 15;

(vi) to invite Competent authorities or experts, who are not members of the Committee, as special invitees for any meeting of the District Committee as desired by the Chairman of the Committee;

(vii) the Member of the District Committee shall attend the meeting convened under clause (i) personally and in case he is unable to attend the meeting, he may depute a senior level Officer with a written authorization to take appropriate decision in the meeting;

(viii) such other powers and functions as may be prescribed

(ix) Based on the self-certification provided by the Applicant, the District Committee will provide a single point TS-iPASS approval on behalf of all relevant departments instead of individual departmental approvals.

(x) The District Committee shall give all clearances referred to it within a period of 30 days.

**Constitution, powers and functions of State Committee.**

**4.** (1) The Government may, by notification, constitute a State Committee known as the "**State TS-iPASS Committee**", which shall consist of Secretary of Industries as the Chairman and the Commissioner of Industries as the Member-Convener with HODs of the relevant departments as other members for such term as may be specified in the notification.

(2) The State Committee shall be the Competent Authority at the State Level and exercise the following powers and perform the following functions namely:-

(i) to meet at such times and places as the Chairman of the Committee may decide and shall transact business as per the procedure as may be prescribed;

(ii) to receive all applications for clearances for setting up industrial units with proposed investment more than the amount notified under section 17;

(iii) To organize Pre-Scrutiny of the applications twice in a week to verify and guide the applicant in submission of application in full shape prior to acceptance and issue of acknowledgement by the Nodal Agency;

(iv) to inform the applicant of the date on which the application was received by the competent authority, and date on which such application may be deemed to have been approved in the case of applicability of deemed approval under section 13(1) ;

(v) to review and monitor the processing of applications by the Competent authorities and District Committees and to forward the orders of the competent authority to the applicant;

(vi) to forward cases with remarks and relevant documents to the State Government for decision under section 16;

(vii) to invite competent authorities or experts, who are not members of the Committee, as special invitees for any meeting as desired by the Chairman of the State Committee;

(viii) the Member of the State Committee shall attend the meeting convened under clause (i) personally and in case he is unable to attend the meeting, he may depute a senior level officer with a written authorization to take appropriate decision in the meeting;

(ix) such other powers and functions as may be prescribed from time to time;

(x) Based on the self-certification provided by the Applicant, the State Committee will provide a single point TS-iPASS approval on behalf of all relevant departments instead of individual departmental approvals;

(xi) The State Committee shall give all clearances referred to it within a period of 30 days.

**Constitution, powers and functions of Nodal Agency.**

5. (1) The State Government may, by notification, appoint a Nodal Agency at the State level, which shall be a cell, headed by an officer not below the rank of Additional Director of Industries, and including such supervisory and secretarial staff as may be required.

(2) The State Government may notify the District Industries Centre as Nodal Agency at the district level.

**Powers and functions of Nodal Agency.**

6. (1) The Nodal Agency shall provide secretarial support to the District Committees and the State Committee, as the case may be.

(2) Under the superintendence, direction and control of the respective committees, the nodal agency shall acknowledge all applications filed before the Committee and shall forward the applications to the concerned competent authority within three working days.

(3) The Nodal Agency shall pursue the clearance of the applications with the competent authorities.

**7.** (1) The State Government may, by notification, appoint a **TELANGANA STATE-WIDE INVESTMENT FACILITATION BOARD (T-SWIFT)** at the State Level to be chaired by the Chief Secretary and the Secretary Industries as the Member-Convener and including such supervisory and secretarial staff as may be required to deal with the clearances of mega projects. The Commissioner of Industries shall be the Nodal Officer for the T-SWIFT Board. Constitution, powers and functions of Apex Committee.

(2) The T-SWIFT Board, on receipt of self-certification by the applicant shall arrange in principle approval to the Mega Projects which shall serve as deemed approval for all provisional practical purposes for project kick off. Explanation: The definition of Mega Project will be decided by the State Government from time to time.

(3) The Provisional approvals shall be given by the T-SWIFT Board within 15 days of receipt of self-certified applications after a preliminary scrutiny.

(4) The T-SWIFT Board will pursue the clearances with departments through the Nodal Officer. The Nodal Officer of the T-SWIFT Board will then obtain final approvals from the respective departments, if so required, before the commencement of commercial production. The approvals arranged through T-SWIFT Board shall be final and binding on the departments.

## CHAPTER – III

## MISCELLANEOUS

**(8)** (1) It shall be competent for the Government to prescribe combined application forms which may consist of,- Combined Application (CAF).

a. forms under Central enactments without any change; and

b. Existing forms or new forms in lieu of the existing forms under State enactments.

(2) All Departments or authorities concerned shall accept such application forms for processing and issue of required clearances.

Filling of Application Forms.

9. (1) All applications for clearances shall be submitted with the required fees in the prescribed manner to the Nodal Agency of appropriate committee.

(2) The applications shall be forwarded by the Nodal Agency to the competent authority for processing and disposal.

Power to call additional information.

10. (1) On receipt of application under sub-section (2) of section 10, the competent authority shall have power to obtain further additional information from the applicant as required by him, while furnishing a copy of the same to the Nodal Agency.

(2) The applicant shall furnish the required information to the competent authority and also to the Nodal Agency simultaneously.

(3) The competent authority shall send its orders sanctioning or rejecting the application, as the case may be, to the Nodal Agency so that the same can be given to the applicant.

Self-Certification.

**11. (1)** Every entrepreneur shall furnish a 'Self Certification' at the time of submitting application form to the Nodal Agency, undertaking in such form and manner as may be prescribed that he shall comply with the applicable provisions of the relevant Acts and the rules made there under.(2) The self-certification furnished by the entrepreneur shall be accepted by the concerned Departments and authorities for the purpose of issue and granting clearance.

Time Limits for processing of applications.

**12.** Notwithstanding anything contained in any State law for the time being in force, -

(1) The Government may lay down the procedure for processing and disposal of applications.

(2) The District Committee shall give all clearances referred to it within a period of 30 days.

(3) The State Committee shall give all clearances referred to it within a period of 30 days.

(4) The Competent Authority may ask for additional information at any time before the expiry of the period stipulated for the disposal of such clearance:

Provided that such request for additional information should be made only once by the competent authority.

(5) After receipt of the additional information, the Competent Authority shall pass orders on the application before the expiry of the stipulated time from the date of receipt of such additional information.

**List of Deemed Approvals.**

13. (1) While prescribing time limits under Section 12, the State Government may notify the clearances in respect of which failure of the competent authority to pass final orders on the application within the stipulated time shall result in deemed approval.

(2) The applicant may proceed to execute the work or take other action following the provisional or deemed approval given at by the Competent Authority, but not so as to contravene any of the provisions of the Acts or rules or bye-laws applicable to such clearances.

**Information of Deemed Approval.**

14. The appropriate Competent Committee shall inform to the applicant the date on which the application was received by the Competent Authority and the date on which it was deemed to have been approved.

**Review of District level cases.**

15. Notwithstanding anything contained in any State law, for the time being in force,-

a. The District Committee may, either suomotu or on an application, examine any order passed by any competent authority, rejecting any clearance or approving it with modification, and if the District committee considers that there are valid grounds for a change in such decision, it shall forward such case to the State Committee with remarks and relevant documents for a decision.

b. The State Committee shall examine all cases referred to it by the District Committee and pass appropriate orders;Provided that the cases relating to the orders passed by the Government as competent authority shall be referred to the State Board for decision.

c. The decision taken by the State Committee shall be binding on the District committee and the respective Competent Authorities.

**Review of State Level cases.**

16. Notwithstanding anything contained in any State law, for the time being in force, the State Committee may, either suomotu or on an application, examine any order passed by any competent authority, rejecting any clearance or approving it with modification, and if the State Committee considers that there are valid grounds for a change in such decision, it shall forward such case to the Government with remarks and relevant documents for a decision.

**Pecuniary Jurisdiction District Committee and the State Committee.**

17. The Government may by notification specify the investment limit upto which the applications for clearances shall be made to the District Committees and the State Committees.

**Exemption.**

18. The State Government may, by notification, exempt any clearances from any of the provisions of the Act.

**Penalty.**

19. Any entrepreneur who fails to comply with the conditions or undertaking in self-certification given to the Nodal Agency or other department or authorities shall be punishable with fine as prescribed by government from time to time as well as rectification of the defect.

**Right to clearances under TS-iPASS.**

20. (1) Provision of "Right to Clearances under TS-iPASS" system to the applicant to know the reasons for delay and to cause the imposition of penalties to the designated officers of the competent authority.

(2) The State Government may, by notification, create a "Grievance Redressal Mechanism" to effectively deal

with the grievances that may be filed by applicants under the TS-iPASS process.

21. (1) Where an offence under this Act is committed by a company, the company as well as every person in charge of and responsible to the company for the conduct of its business at the time of commission of the offence, shall be deemed to be guilty of the offence and shall be liable to the proceeded against and punished accordingly: Provided that nothing contained in this sub-section shall render any such person liable to any punishment if he proves that the offence was committed without his knowledge or that he exercised all due diligence to prevent the commission of such offence. **Offences by Companies, etc.,**

(2) Notwithstanding anything contained in sub-section (1), where an offence under this Act has been committed with the consent or connivance of, or that commission of the offence is attributable to any neglect on the part of any Director, Manager, Secretary or other Officer, such Director, Manager, Secretary' or other officer shall also be deemed to be guilty of that offence and shall be liable to be proceeded against and punished accordingly.

***Explanation***:- For the purpose of this section:-

a). "Company" means any "Body Corporate" and includes a firm or other association of individuals; and

b). "Director" in relation to a firm means a partner in the firm.

22. Save as otherwise provided in this Act, the provisions of this Act shall have effect notwithstanding anything inconsistent therewith contained in any other State law for the time being in force or any custom or usage or any instrument having effect by virtue of any such law. **Act to override other Laws.**

23. If any doubt or difficulty arises in giving effect to the provisions of this Act, the Government may, by order, make provisions or give such directions, not inconsistent with the provisions of this act, as may appear to it to be **Powers to remove doubts or difficulties.**

necessary or expedient for the removal of the doubt or difficulty.

**Powers to give directions.** 24. The State Government may, from time to time, issue to the State Board, State Committee or the District Committees such general or special directions of policy as they may deem necessary or expedient for the purpose of carrying out the objects of this Act and the said State Board, State Committee or the District Committees, as the case may be, shall be bound to follow and act upon such directions.

**Savings.** 25. The provisions of sections 13 to 20 of this Act shall not apply to any clearances required under Central enactments.

**Powers to make rules.** 26. (1) The Government may by notification make rules for carrying out all or any of the purposes of this Act.

(2) Every rule made under this Act, shall immediately after it is made be laid before the Legislature of the State, if it is in session and if it is not in session in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if before the expiry of session in which it is so laid or the session immediately following, the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled, as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

**Repeal.** 27. The Andhra Pradesh Industrial Single Window Clearance Act 2002 is hereby repealed in Telangana State.

## STATEMENT OF OBJECTS AND REASONS

To introduce a "TELANGANA STATE INDUSTRIAL PROJECT APPROVAL AND SELF CERTIFICATION SYSTEM (TS- iPASS) BILL, 2014" by repealing the existing Andhra Pradesh Single Window Clearance Act, 2002 for effecting timely clearances to the industrial units proposed to be setup in the Telangana State, "TELANGANA STATE INDUSTRIAL PROJECT APPROVAL AND SELF CERTIFICATION SYSTEM (TS- iPASS) BILL, 2014" in place of the existing A.P. Single Window Clearance Act, 2002 to provide speedy processing for issue of various Licenses, Clearances and Certificates required for setting up of industrial undertakings for the promotion of Industrial development and also to provide for an investor friendly environment in the State of Telangana and for matters connected therewith or incidental thereto.

The standard "Single Window" nomenclature will be replaced by a distinctive Telangana identity. The " Andhra Pradesh State Industrial Single Window Clearance Act, 2002" will be replaced by TELANGANA STATE INDUSTRIAL PROJECT APPROVAL AND SELF CERTIFICATION SYSTEM (TS- iPASS) BILL, 2014, duly consisting of State, TS- iPASS Committee and District TS-iPASS Committee and Right to Clearances under TS-iPASS.

This Bill seeks to give effect to the above decisions.

**K. CHANDRASEKHAR RAO,**
Chief Minister.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1(3), 3(2), 4(1) & (2), 5 (1) & (2), 7 (1), 8(1), 11(1), 12(1), 13(1), 17, 18, 19, 20(2), 23,24, 26 of the Bill authorizes the Government to issue notification/ orders/ frame rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Bill and such notifications issued, which are intended to cover matters mostly of procedural in nature, are to be laid on the Table of the Legislature of the State and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**K.CHANDRASEKHAR RAO,**
Chief Minister.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY.

THE TELANGANA STATE INDUSTRIAL PROJECT APPROVAL AND SELF CERTIFICATION SYSTEM (TS- iPASS) BILL, 2014, after it is passed by both the Houses of the Legislature of the State, may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**K. CHANDRASEKHAR RAO,**
Chief Minister.

**S. RAJA SADARAM,**
Secretary to State Legislature.

# తెలంగాణ బిల్లులు

## తెలంగాణ శాసనసభ

ఈ క్రింది బిల్లు తెలంగాణ శాసనసభలో 2014 నవంబరు, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2014 లోని 2వ శాసనసభ బిల్లు

తెలంగాణ రాష్ట్రములో పారిశ్రామిక సంస్థల మరియు ఇతర ప్రాజెక్టుల ఏర్పాటుకు అవసరమైన వివిధ లైసెన్సులు, అనుమతులు (క్లియరెన్సులు) మరియు సర్టిఫికేట్ల జారీకైన ప్రక్రియను వేగవంతం చేయుట ద్వారా పారిశ్రామికాభివృద్ధిని సాధించుటకును, మరియు పెట్టుబడిదారుకు అనువైన వాతావరణమును కూడా కల్పించుటకును మరియు అందుకు సంబంధించిన లేక వాటి ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు.

పరిశ్రమలు మరియు ఇతర ప్రాజెక్టులు స్థాపించు వారికి ఒకేచోట అనుమతులు (క్లియరెన్సులు) ఇచ్చుటకు వీలు కల్పించడం ద్వారా రాష్ట్రములో పారిశ్రామిక మరియు ఇతర ప్రాజెక్టులను సత్వరంగా అమలుపరచి మరియు అట్టి ప్రాజెక్టులలో వాణిజ్య ఉత్పత్తిని త్వరితగతిన ప్రారంభించేటట్లు చూచుట ఆవశ్యకమైనందున;

భారత ప్రజారాజ్యపు అరవై ఐదవ సంవత్సరములో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

### అధ్యాయము-1

### ప్రారంభిక

1. (1) ఈ చట్టమును తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టీ ఎస్-ఐపాస్) చట్టము, 2014 అని పేర్కొనవచ్చును. సంక్షిప్త నామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది తెలంగాణ రాష్ట్ర మంతటికిని విస్తరించును.

(3) ఇది రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రగెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు. 2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(1) "అనుమతులు (క్లియరెన్స్)" అనగా తెలంగాణ రాష్ట్రములో పారిశ్రామిక సంస్థలను ఏర్పరచుటకు సంబంధించి ఏవేని సమర్థ ప్రాధికారి లేదా ప్రాధికారుల ద్వారా మంజూరు చేయు లేదా జారీచేయు నిరాక్షేపణ సర్టిఫికేటు, కేటాయింపులు, సమ్మతులు, ఆమోదములు, అనుమతులు, రిజిస్ట్రేషనులు, నమోదులు, లైసెన్సులు మరియు అటువంటివి అని అర్థము మరియు పారిశ్రామిక సంస్థ వాణిజ్య ఉత్పత్తిని ప్రారంభించు వరకు అవసరమగునట్టి అన్ని అనుమతులు (క్లియరెన్సులు) ఇందులో చేరియుండును;

(2) "సమర్థ ప్రాధికారి" అనగా అనుమతుల (క్లియరెన్సుల) మంజూరు లేదా జారీకి సంబంధించిన అధికారములు మరియు బాధ్యతలు అప్పగించబడిన ఏదేని ప్రభుత్వ శాఖ లేదా ఏజెన్సీ, ప్రాధీకృత ఏజెన్సీ, గ్రామపంచాయితీ, పురపాలిక లేదా ఇతర స్థానిక సంస్థ అని అర్థము;

(3) "జిల్లా కమిటీ" అనగా 3వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన జిల్లా టీ ఎస్-ఐ పాస్ (TS-iPASS) కమిటీ అని అర్థము;

(4) "ప్రభుత్వము" అనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అని అర్థము;

(5) "పారిశ్రామిక సంస్థ" అనగా తయారీ లేదా ప్రాసెసింగులో లేదా రెండింటిలో లేదా రాష్ట్ర ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడునట్టి సేవలు అందజేయుటలో లేదా ఏదేని ఇతర వ్యాపారము లేదా వాణిజ్య కార్యకలాపములు నిర్వహించుటలో నిమగ్నమైన సంస్థ అని అర్థము;

(6) "తనిఖీ జాబితా (చెక్ లిస్ట్)" అనగా దరఖాస్తుదారు సాధారణ దరఖాస్తు ఫారము (సీఏఎఫ్)తో సమర్పించవలసిన పత్రముల జాబితా అని అర్థము;

(7) "ముందస్తు పరిశీలన (ప్రీ-స్క్రుటినీ)" అనగా నోడల్ ఏజెన్సీచే రశీదు జారీచేయబడుటకు ముందు తనిఖీ జాబితాతోపాటుగా పూర్తిగా నింపబడిన సాధారణ దరఖాస్తు ఫారము (సీ ఏ ఎఫ్)ను అన్ని విధాలా పరిశీలించుట అని అర్థము;

(8) "నోడల్ ఏజెన్సీ" అనగా 5వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్రస్థాయి లేదా జిల్లా స్థాయిలో అధిసూచింపబడిన ఏజెన్సీ అని అర్థము;

(9) "అధిసూచన" అనగా తెలంగాణ రాష్ట్ర గెజెటులో ప్రచురించబడిన అధిసూచన అని అర్థము మరియు "అధిసూచించబడిన" అను పదమును తదనుసారముగా అన్వయించుకొనవలెను;

(10) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(11) "టీ ఎస్- ఐ పాస్ (TS-iPASS) అనుమతుల హక్కు" అనగా ఆలశ్యమునకు బాధ్యులైన అధికారులపైన శిక్షా చర్యను విధించుటకు వీలు కల్పించు సమాచార హక్కు చట్టము మాదిరిగానే అనుమతుల కొరకు ప్రదానము చేయబడిన పద్ధతి అని అర్థము;

(12) రాష్ట్ర కమిటీ అనగా 4వ పరిచ్ఛేదము క్రింద ఏర్పాటు చేయబడిన రాష్ట్ర టీ ఎస్- ఐ పాస్ (TS-iPASS) కమిటీ అని అర్థము;

## అధ్యాయము-2

## జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీ మరియు నోడల్ ఏజెన్సీల ఏర్పాటు, అధికారములు మరియు కృత్యములు

జిల్లా కమిటీల ఏర్పాటు, అధికారములు మరియు కృత్యములు.

3. (1) రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా, అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి కాలావధికి జిల్లా కలెక్టరు ఛైర్మనుగాను, జాయింటు కలెక్టరు వైస్-ఛైర్మనుగాను మరియు సంబంధిత శాఖల జిల్లా స్థాయి/ ప్రాంతీయ స్థాయి అధికారులతో కూడిన "జిల్లా టీ ఎస్-ఐ పాస్ (TS-iPASS) కమిటీ" గా పిలువబడు కమిటీని ప్రతి జిల్లాకు ఏర్పాటు చేయవచ్చును.

(2) జిల్లా కమిటీ ఈ క్రింది అధికారములను వినియోగించవలెను మరియు ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(i) కమిటీ ఛైర్మను నిర్ణయించునట్టి సమయములలో మరియు అట్టి స్థలములలో సమావేశమగుట మరియు విహితపరచబడునట్టి ప్రక్రియ కనుగుణముగా కార్యకలాపములను నిర్వహించుట;

(ii) 17వ పరిచ్ఛేదము క్రింద అధిసూచించబడిన మేరకు ప్రతిపాదిత పెట్టుబడి మొత్తముతో పారిశ్రామిక యూనిట్లు స్థాపించుటకు అన్ని అనుమతులకైన (క్లియరెన్స్) దరఖాస్తులను స్వీకరించుట;

(iii) సమర్ధ ప్రాధికారిచే దరఖాస్తు స్వీకరించబడిన తేదీని, శాఖ వారీగా ఏ తేదీలోగా అనుమతులు ఇవ్వవలసినది మరియు ఆమోదము లభించునట్లు భావించబడు కేసులలో అట్టి దరఖాస్తుకు ఆమోదము లభించినట్లు భావించు తేదీని, దరఖాస్తుదారునకు తెలియజేయుట;

(iv) సమర్ధ ప్రాధికారుల ద్వారా దరఖాస్తుల ప్రాసెసింగును సమీక్షించుట, మానిటరింగు చేయుట మరియు సమర్ధ ప్రాధికారుల యొక్క ఉత్తర్వులను దరఖాస్తుదారుకు పంపుట;

(v) 15వ పరిచ్ఛేదము క్రింద నిర్ణయము కొరకు కేసులను వివరణలతోను మరియు సంబంధిత దస్తావేజులతోను రాష్ట్ర కమిటీకి పంపుట;

(vi) కమిటీ ఛైర్మను కోరినట్లుగా కమిటీ సభ్యులు కానట్టి సమర్ధ ప్రాధికారులు లేక నిపుణులను జిల్లాకమిటీ యొక్క ఏదేని సమావేశమునకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించుట;

(vii) జిల్లా కమిటీ సభ్యుడు ఖండము (i) క్రింద నిర్వహించబడు సమావేశమునకు వ్యక్తిగతముగా హాజరు కావలెను మరియు సమావేశమునకు హాజరుకాలేని సందర్భములో సమావేశములో సముచిత నిర్ణయమును తీసికొనుటకుగాను లిఖితపూర్వకమైన ప్రాధికారముతో ఒక సీనియరు స్థాయి అధికారిని డిప్యూట్ చేయవచ్చును;

(viii) విహితపరచబడునట్టి ఇతర అధికారములు మరియు కృత్యములు.

(ix) దరఖాస్తుదారునిచే తయారు చేయబడిన స్వీయ ధృవీకరణపై ఆధారపడి జిల్లా కమిటీ, వ్యక్తిగత శాఖాపర అనుమతులకు బదులుగా సంబంధిత శాఖలన్నింటి తరపున ఏక అంశపు టీ ఎస్– ఐపాస్ ఆమోదమును ఇచ్చును.

(x) జిల్లా కమిటీ తనకు నిర్దేశించబడిన వాటిన్నంటికి 30 రోజులలో అనుమతులు ఇచ్చును.

4. (1) రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా, అధిసూచనలో నిర్దిష్ట పరచబడునట్టి కాలావధికి పరిశ్రమల శాఖా కార్యదర్శి ఛైర్మనుగాను మరియు పరిశ్రమల శాఖ కమీషనరు సభ్య కన్వీనరు గానూ మరియు సంబంధిత శాఖల శాఖాధిపతులు ఇతర సభ్యులుగా ఉండునట్టి, " రాష్ట్ర టీ ఎస్– ఐపాస్ కమిటీ"గా పిలువబడు రాష్ట్ర కమిటీనొక దానిని ఏర్పాటు చేయవచ్చును. రాష్ట్ర కమిటీ ఏర్పాటు, అధికారములు మరియు కృత్యములు.

(2) రాష్ట్ర కమిటీ రాష్ట్ర స్థాయిలో సమర్థ ప్రాధికారముగా ఉండవలెను మరియు ఈ క్రింది అధికారములను వినియోగించవలెను మరియు ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవలెను, అవేవనగా:-

(i) కమిటీ ఛైర్మను నిర్ణయించునట్టి సమయములలో మరియు స్థలములలో సమావేశమగుట మరియు విహితపరచబడునట్టి ప్రక్రియ కనుగుణముగా కార్యకలాపములను నిర్వహించుట;

(ii) 17వ పరిచ్ఛేదము క్రింద అధిసూచించబడిన మొత్తమునకు మించిన ప్రతిపాదిత పెట్టుబడితో పారిశ్రామిక యూనిట్ల స్థాపన అనుమతులకైన అన్ని దరఖాస్తులను స్వీకరించుట;

(iii) నోడల్ ఏజెన్సీచే రసీదు జారీచేయబడుటకు ముందు పూర్తిగా నింపబడిన దరఖాస్తును సమర్పించుటలో దరఖాస్తుదారుకు మార్గనిర్దేశము చేయుటకై వారమునకు రెండుసార్లు దరఖాస్తులను పరిచూసి, ముందస్తు పరిశీలన (ప్రీ-స్క్రుటినీ) చేయబడుటను నిర్వహించుట;

(iv) సమర్థ ప్రాధికారిచే దరఖాస్తు స్వీకరించబడిన తేదీని మరియు 13(1)వ పరిచ్ఛేదము క్రింద ఆమోదము లభించినట్లు భావించబడు సందర్భములో అట్టి దరఖాస్తుకు ఆమోదము లభించినట్లు భావించు తేదీని దరఖాస్తుదారుకు తెలియజేయుట;

(v) సమర్థ ప్రాధికారుల మరియు జిల్లా కమిటీల ద్వారా దరఖాస్తుల ప్రాసెసింగును సమీక్షించుట, మానిటరింగుచేయుట మరియు సమర్థ ప్రాధికారి యొక్క ఉత్తర్వులను దరఖాస్తుదారునకు పంపుట;

(vi) 16వ పరిచ్ఛేదము క్రింద నిర్ణయముకొరకు కేసులను రిమార్కులతోను మరియు సంబంధిత దస్తావేజులతోను రాష్ట్ర ప్రభుత్వమునకు పంపుట;

(vii) రాష్ట్ర కమిటీ ఛైర్మను కోరినట్లుగా, కమిటీ సభ్యులుకానట్టి సమర్థ ప్రాధికారులు లేక నిపుణులను కమిటీ యొక్క ఏదేని సమావేశమునకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించుట;

(viii) రాష్ట్ర కమిటీ సభ్యుడు ఖండము (i) క్రింద నిర్వహించబడు సమావేశమునకు వ్యక్తిగతముగా హాజరు కావలెను మరియు సమావేశమునకు హాజరుకాలేని సందర్భములో సమావేశములో సముచిత నిర్ణయమును తీసికొనుటకుగాను లిఖితపూర్వకమైన ప్రాధికారముతో ఒక సీనియరు స్థాయి అధికారిని డిప్యూట్ చేయవచ్చును;

(ix) విహితపరచబడునట్టి ఇతర అధికారములు మరియు కృత్యములు;

(x) దరఖాస్తుదారునిచే తయారు చేయబడిన స్వీయ ధృవీకరణపై ఆధారపడి రాష్ట్ర కమిటీ, వ్యక్తిగత శాఖాపర అనుమతులకు బదులుగా సంబంధిత శాఖలన్నింటి తరఫున ఏక అంశపు టీ ఎస్– ఐపాస్ ఆమోదమును ఇచ్చును;

(xi) రాష్ట్ర కమిటీ తనకు నిర్దేశించబడిన వాటన్నింటికి 30 రోజులలో అనుమతులు ఇచ్చును.

**నోడల్ ఏజెన్సీ నియామకము.**

5. (1) రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా, రాష్ట్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీ నొకదానిని నియమించవచ్చును. ఇది అవసరమైన పర్యవేక్షక సిబ్బంది మరియు సహాయ సిబ్బందితో కూడి పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టరు హోదాకు తక్కువకాని అధికారి ఆధిపత్యము క్రింద ఒక విభాగముగా పనిచేయవలెను.

(2) రాష్ట్ర ప్రభుత్వము, జిల్లా స్థాయిలో జిల్లా పారిశ్రామిక కేంద్రాన్ని జిల్లా నోడల్ ఏజెన్సీగా అధిసూచించవచ్చును.

**నోడల్ ఏజెన్సీ అధికారములు మరియు కృత్యములు.**

6. (1) నోడల్ ఏజెన్సీ, జిల్లా కమిటీ మరియు సందర్భానుసారముగా మరియు రాష్ట్ర కమిటీలకు సహాయ సహకారములను అందించవలెను.

(2) ఆయా కమిటీల అధీక్షణ, నిర్దేశము మరియు నియంత్రణ క్రింద, నోడల్ ఏజెన్సీ, కమిటీ సమక్షమున దాఖలు చేసుకొనబడిన అన్ని దరఖాస్తులకు అవి అందినట్లు రశీదులు అందజేయవలెను మరియు మూడు పనిదినముల లోపల సంబంధిత సమర్థ ప్రాధికారికి ఆ దరఖాస్తులను పంపవలెను.

(3) నోడల్ ఏజెన్సీ, సమర్థ ప్రాధికారుల వద్దగల దరఖాస్తులను పరిష్కరించుటకు తోడ్పడవలెను.

**అగ్ర కమిటీ ఏర్పాటు మరియు కృత్యములు.**

7. (1) రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచనద్వారా, మెగా ప్రాజెక్టుల అనుమతులతో వ్యవహరించుటకు రాష్ట్ర స్థాయిలో ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన, పరిశ్రమల శాఖ కార్యదర్శి సభ్య కన్వీనరుగాను మరియు అవసరమగునట్టి పర్యవేక్షణ మరియు సహాయ సిబ్బందితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పెట్టుబడి సదుపాయముల బోర్డు (టీ-స్విఫ్ట్) నియమించవలెను.

(2) టీ-స్విఫ్ట్ బోర్డు, దరఖాస్తుదారునిచే స్వీయ ధృవీకరణ అందిన మీదట ప్రాజెక్టును ప్రారంభించుటకైన ఆచరణాత్మక ప్రయోజనాలన్నింటి కొరకు ఆమోదము లభించునట్లు మెగా ప్రాజెక్టుల సూత్రప్రాయ ఆమోదమునకు ఏర్పాటు చేయవలెను.

<u>విశదీకరణ</u>: మెగా ప్రాజెక్టు అను నిర్వచనమును రాష్ట్ర ప్రభుత్వముచే ఆయా సమయములందు నిర్ణయించబడును.

(3) స్వీయ ధృవీకరణ దరఖాస్తులు అందిన మీదట 15 దినముల లోపల ప్రాథమిక పరిశీలన జరిపి టీ-స్విఫ్ట్ బోర్డు ద్వారా తాత్కాలిక ఆమోదములు ఇవ్వబడవలెను.

(4) టీ-స్విఫ్ట్ బోర్డు శాఖల నోడల్ అధికారుల ద్వారా అనుమతులను అనుసరించవలెను. టీ-స్విఫ్ట్ బోర్డు యొక్క నోడల్ అధికారి వాణిజ్యపరమైన ఉత్పత్తిని ప్రారంభించుటకు ముందే, అవసరమైతే సంబంధిత శాఖల నుండి తుది అనుమతులను పొందవలెను. టీ-స్విఫ్ట్ ద్వారా ఇవ్వబడిన ఆమోదములు అంతిమమైనవై ఉండును మరియు శాఖలు వాటికి కట్టుబడి ఉండవలెను.

అధ్యాయము-3

వివిధములు

సమిష్టి దరఖాస్తు ఫారములు (సీ.ఏ.ఎఫ్.)

8. (1) ఈ క్రింది వాటితో కూడిన అనగా,--

(ఎ) ఎటువంటి మార్పు లేకుండా కేంద్ర అనుశాసనముల క్రింది ఫారములు, మరియు

(బి) రాష్ట్ర అనుశాసనముల క్రింద ప్రస్తుతమున్న ఫారములు లేక ప్రస్తుత ఫారములకు బదులుగా క్రొత్త ఫారములతో కూడిన సమిష్టి దరఖాస్తు ఫారములను విహితపరచుటకు ప్రభుత్వమునకు సమర్థత ఉండవలెను.

(2) అట్టి దరఖాస్తు ఫారములను అన్ని శాఖలు లేక సంబంధిత ప్రాధికారులు, అవసరమైన అనుమతులను ప్రాసెస్ చేయుటకు మరియు జారీచేయుటకు అంగీకరించవలెను.

9. (1) అనుమతుల కొరకైన అన్ని దరఖాస్తులను విహితపరచిన రీతిలో అవసరమైన ఫీజులను జతపరచి సముచిత కమిటీ యొక్క నోడల్ ఏజెన్సీకి సమర్పించవలెను.

(2) నోడల్ ఏజెన్సీ, దరఖాస్తులను ప్రాసెస్‌చేసి పరిష్కరించు నిమిత్తము సమర్థ ప్రాధికారికి తిరిగి పంపవలెను.

**అదనపు సమాచారము తెప్పించు కొనుటకు అధికారము.**

10. (1) 9వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) క్రింద దరఖాస్తు అందిన మీదట, దాని ప్రతిని నోడల్ ఏజెన్సీకి పంపునపుడు తాను కోరిన తదుపరి అదనపు సమాచారమును దరఖాస్తుదారు నుండి పొందుటకు సమర్థ ప్రాధికారములను కలిగి యుండును.

(2) దరఖాస్తుదారు సమర్థ ప్రాధికారికి మరియు నోడల్ ఏజెన్సీకి కూడ కావలసిన సమాచారమును ఒకే సమయములో పంపవలెను.

(3) సమర్థ ప్రాధికారి, దరఖాస్తును మంజూరు చేయుచూ లేక సందర్భానుసారము తిరస్కరించుచూ చేసిన తన ఉత్తర్వులను దరఖాస్తుదారుకు ఇచ్చుటకు వీలుగా వాటిని నోడల్ ఏజెన్సీకి పంపవలెను.

**స్వీయ ధృవీకరణ పత్రము.**

11. (1) ప్రతి ఔత్సాహిక పారిశ్రామికవేత్త, నోడల్ ఏజెన్సీకి దరఖాస్తు ఫారమును దాఖలు చేయు సమయములో, సంబంధిత చట్టములు మరియు వాటి క్రింద చేసిన నియమములలోని తనకు వర్తించు నిబంధనలను పాటించగలనని విహితపరచబడినట్టి ప్రరూపము మరియు రీతిలో హామీనిస్తూ 'స్వీయ ధృవీకరణ' పత్రమును సమర్పించవలెను.

(2) ఔత్సాహిక పారిశ్రామికవేత్తచే సమర్పించబడిన స్వీయ ధృవీకరణ పత్రమును అనుమతుల (క్లియరెన్సుల) జారీ మరియు మంజూరు చేయు ప్రయోజనముల నిమిత్తము సంబంధిత శాఖలు మరియు ప్రాధికారులు అంగీకరించవలెను.

**దరఖాస్తులు ప్రాసెస్ చేయుటకు కాల పరిమితులు.**

12. తత్సమయమున అమలులోనున్నట్టి ఏదేని రాష్ట్ర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ,-

(1) ప్రభుత్వము, దరఖాస్తులను ప్రాసెస్ చేసి, వాటిని పరిష్కరించుటకైన ప్రక్రియను విహితపరచవచ్చును.

(2) జిల్లా కమిటీ 30 దినముల లోపల దానికి నిర్దేశించబడిన అనుమతులన్నింటిని ఇవ్వవలెను.

(3) రాష్ట్ర కమిటీ 30 దినముల లోపల దానికి నిర్దేశించబడిన అనుమతులన్నింటిని ఇవ్వవలెను.

FN. 1. 8.212-4

(4) సమర్ధ ప్రాధికారి, అట్టి అనుమతుల పరిష్కారము కొరకు నిర్ణయించబడిన కాలావధి ముగియుటకు ముందు ఎప్పుడైనను అదనపు సమాచారమును కోరవచ్చును;

అయితే, అదనపు సమాచారము కొరకైన అట్టి అభ్యర్థనను సమర్ధ ప్రాధికారి ఒకసారి మాత్రమే చేయవలెను.

(5) అదనపు సమాచారము అందిన మీదట, సమర్ధ ప్రాధికారి, అట్టి అదనపు సమాచారము అందిన తేదీ నుండి నిర్ణయించబడిన కాలావధి ముగియులోగా దరఖాస్తుపై ఉత్తర్వులను జారీ చేయవలెను.

ఆమోదించినట్లు భావించబడిన ఆమోదము యొక్క సమాచారము.

13. (1) 12వ పరిచ్ఛేదము క్రింద కాలపరిమితులను విహితపరచునపుడు రాష్ట్ర ప్రభుత్వము, నిర్ణీత కాలావధిలోపల దరఖాస్తులపై అంతిమ ఉత్తర్వులు జారీచేయుటలో సమర్ధ ప్రాధికారి వైఫల్యం మూలంగా ఆమోదించబడినట్లు భావించబడిన అనుమతుల జాబితాను అధిసూచించవచ్చును.

(2) సమర్ధ ప్రాధికారిచే ఇవ్వబడిన తాత్కాలిక లేదా ఆమోదించబడినట్లు భావించబడిన అనుమతి అందిన తరువాత దరఖాస్తుదారు పనిని నిర్వహించుట లేదా ఇతర చర్య తీసుకొనుటను ప్రారంభించవచ్చును, కాని ఇది అట్టి అనుమతులకు వర్తించు చట్టములు లేదా నియమములు లేదా ఉప విధులలోని ఏవేని నిబంధనలను ఉల్లంఘించునట్లు ఉండరాదు.

లభించినట్లుగా భావించిన ఆమోదము యొక్క సమాచారము.

14. సముచిత కమిటీ, సమర్ధ ప్రాధికారిచే దరఖాస్తు స్వీకరించబడిన తేదీ మరియు ఆమోదము లభించినట్లుగా భావించబడిన తేదీని సూచిస్తూ, దరఖాస్తుదారుకు సమాచారమును అందజేయవలెను.

జిల్లా స్థాయి కేసుల పునర్విలోకనము.

15. తత్సమయమున అమలులోనున్నట్టి ఏదేని రాష్ట్ర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ,-

(ఎ) జిల్లా కమిటీ, తనంతట తానుగాగాని లేక అందిన దరఖాస్తుపై గాని ఏదేని అనుమతిని తిరస్కరించుచూ లేక మార్పులతో ఆమోదించుచూ,

ఎవరేని సమర్థ ప్రాధికారి ద్వారా జారీచేయబడిన ఏదేని ఉత్తర్వును పరీక్షించవచ్చును మరియు అట్టి నిర్ణయములో మార్పులు చేయుటకు న్యాయోచితమైన ఆధారములు ఉన్నవని జిల్లా కమిటీ అభిప్రాయపడినచో, అది అట్టి కేసును తమ అభిప్రాయములు మరియు సంబంధిత దస్తావేజులతో నిర్ణయముకొరకు రాష్ట్ర కమిటీకి పంపవచ్చును.

(బి) రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ద్వారా తనకు నిర్దేశించబడిన కేసులన్నింటిని పరీక్షించి సముచితమైన ఉత్తర్వులను జారీచేయవలెను:

అయితే, సమర్థ ప్రాధికారిగా ప్రభుత్వముచే జారీచేయబడిన ఉత్తర్వులకు సంబంధించిన కేసులను నిర్ణయముకొరకు రాష్ట్ర బోర్డుకు నిర్దేశించవలెను.

(సి) రాష్ట్ర కమిటీచే తీసుకొనబడిననిర్ణయమునకు జిల్లా కమిటీ మరియు సమర్థ ప్రాధికారులు కట్టుబడి ఉందురు.

**రాష్ట్రస్థాయి కేసుల పునర్విలోకనము.**

16. తత్సమయమున అమలులోనున్నట్టి ఏదేని రాష్ట్ర శాసనములో ఏమి ఉన్నప్పటికినీ రాష్ట్ర కమిటీ, తనంతట తానుగాగాని లేక అందిన దరఖాస్తుపై గాని ఏదేని అనుమతిని తిరస్కరించుచూ లేక మార్పులతో ఆమోదించుచూ, ఎవరేని సమర్థ ప్రాధికారి ద్వారా జారీ చేయబడిన ఏదేని ఉత్తర్వును పరీక్షించవచ్చును మరియు అట్టి నిర్ణయములో మార్పులు చేయుటకు న్యాయోచితమైన ఆధారములు ఉన్నవని రాష్ట్ర కమిటీ అభిప్రాయ పడినచో, అది అట్టి కేసును తమ అభిప్రాయములు మరియు సంబంధిత దస్తావేజులతో నిర్ణయము కొరకు ప్రభుత్వమునకు పంపవచ్చును.

**జిల్లా కమిటీ మరియు రాష్ట్ర కమిటీ ద్రవ్యపరమైన అధికారితా పరిధి.**

17. రాష్ట్రప్రభుత్వము అధిసూచన ద్వారా, జిల్లా కమిటీలకు మరియు రాష్ట్ర కమిటీకి ఎంత పరిమితి మేరకు అనుమతుల కొరకైన దరఖాస్తులను ఇవ్వవలెనో ఆ పరిమితులను నిర్దిష్టపరచవచ్చును.

**మినహాయింపు.**

18. రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా, ఈ చట్టపు ఏవేని నిబంధనల నుండి ఏవేని అనుమతులను (క్లియరెన్సెస్) మినహాయించవచ్చును.

B.212-5

పెనాల్టీ.

19. నోడల్ ఏజెన్సీ లేక ఇతర శాఖ లేక ప్రాధికారులకు ఇచ్చిన స్వీయ ధృవీకరణలోని షరతులు లేక వ్రాతపూర్వకమైన హామీని పాటించుటలో విఫలమైన మరియు లోపమును సరిదిద్దుకొనుటలో విఫలమైన ఎవరేని ఔత్సాహిక పారిశ్రామికవేత్త, ప్రభుత్వముచే ఆయా సమయములందు విహితపరచబడునట్టి జరిమానాతో శిక్షింపబడుదురు.

టీ ఎస్- ఐపాస్ క్రింద అనుమతులకైన హక్కు.

20. (1) సమర్థ ప్రాధికారిచే నియుక్తుడైన అధికారి యొక్క ఆలస్యమునకైన కారణములను మరియు వారిపై పెనాల్టీలను విధించుటను గురించి తెలుసుకొనుటకు దరఖాస్తుదారునకు "టీ ఎస్ - ఐపాస్ క్రింద అనుమతులకైన హక్కు" అను నిబంధన కలదు.

(2) రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా టీ ఎస్- ఐపాస్ ప్రక్రియ క్రింద దరఖాస్తుదారునిచే దాఖలు చేయబడు ఇబ్బందులతో సమర్థవంతంగా వ్యవహరించుటకై "ఇబ్బందుల నివారణ యంత్రాంగమును" ఏర్పాటు చేయవలెను.

కంపెనీలు మొదలగు వాటిచే అపరాధములు.

21. (1) ఈ చట్టము క్రింద అపరాధము ఒక కంపెనీ చేసిన యెడల, ఆ కంపెనీయు మరియు ఆ అపరాధము జరిగినపుడు ఆ కంపెనీ యొక్క బాధ్యత మరియు ఆ కంపెనీ వ్యాపార నిర్వహణ భారమును వహించియున్న ప్రతి వ్యక్తియు ఆ అపరాధమును చేసినట్లు భావింపబడి, తదనుసారముగా శిక్షింపబడుదురు:

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి, తనకు తెలియకుండా అట్టి అపరాధము జరిగినదని లేదా ఆ అపరాధము జరుగకుండుటకు తాను తగిన శ్రద్ధనంతయు తీసుకొనినానని రుజువుచేసిన యెడల, ఈ ఉప-పరిచ్ఛేదములో నున్నదేదియు అతనిని ఏ శిక్షకును గురిచేయదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో ఏమి ఉన్నప్పటికినీ, ఈ చట్టము క్రింది ఏదేని అపరాధము ఆ కంపెనీ యొక్క ఎవరేని డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో లేక మౌనానుకూలతతో జరిగినదని లేక వారికి ఆపాదించదగు ఏదేని నిర్లక్ష్యమువలన జరిగినదని రుజువైన యెడల, డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ అట్టి

అపరాధము చేసినట్లు భావించబడి, తదనుసారముగా చర్యలు జరుపబడి, శిక్షింపబడుటకు పాత్రుడగును.

విశదీకరణ:- ఈ పరిచ్ఛేదపు ప్రయోజనము కొరకు:

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమ నికాయము అని అర్థము మరియు ఈ పదపరిధిలో ఫర్మ్ లేక వ్యక్తుల ఇతర అసోసియేషను చేరియుండును; మరియు

(బి) ఫర్మ్‌కు సంబంధించి " డైరెక్టరు" అనగా ఫర్మ్‌లోని భాగస్వామి అని అర్థము.

22. ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప, ఈ చట్టపు నిబంధనలు, తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము లేక ఏదేని ఆచారము లేక వాడుక లేక అట్టి శాసనము మూలముగా ప్రభావము కలిగినట్టి ఏదేని పత్రములో, ఇందుకు అసంగతముగా ఏమి ఉన్నప్పటికిని అమలుకలిగియుండును. చట్టము ఇతర శాసనములను అధిగమించుట.

23. ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని సందేహము లేక చిక్కులు ఏర్పడినచో, ప్రభుత్వము ఉత్తర్వు ద్వారా ఈ చట్టపు నిబంధనలకు అసంగతము కాకుండా, ఆ సందేహము లేదా చిక్కును తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని భావించునట్టి నిబంధనలను చేయవచ్చును లేదా అట్టి ఆదేశములను ఈయవచ్చును. సందేహములు లేదా చిక్కులు తొలగించుటకు అధికారము.

24. ఈ చట్టము యొక్క లక్ష్యములనునెరవేర్చు నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వము ఆయా సమయములందు తాను అవసరమని లేక ఉపయుక్తమని భావించునట్టి విధానమునకు సంబంధించినట్టి సాధారణ లేక ప్రత్యేక ఆదేశములను రాష్ట్ర బోర్డు, రాష్ట్ర కమిటీ లేక జిల్లా కమిటీలకు జారీచేయవచ్చును మరియు సదరు రాష్ట్ర బోర్డు, రాష్ట్ర కమిటీ లేక సందర్భానుసారముగా జిల్లా కమిటీలు అట్టి ఆదేశములను పాటించుటకు మరియు వ్యవహరించుటకు కట్టుబడి ఉండవలెను. ఆదేశములు ఇచ్చుటకు అధికారము.

వ్యావృత్తులు.

25. ఈ చట్టములోని 13 నుండి 20 వరకు గల పరిచ్ఛేదములలోని నిబంధనలు కేంద్ర శాసనముల క్రింద కోరబడిన ఏవేని అనుమతులకు (క్లియరెన్సెస్) వర్తించరాదు.

నియమములు చేయుటకు అధికారము.

26. (1) ప్రభుత్వము, ఈ చట్టపు ప్రయోజనములన్నింటిని లేక వాటిలో వేటినైననూ నెరవేర్చుటకొరకు అధిసూచన ద్వారా నిబంధనలు చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన వెంటనే రాష్ట్ర శాసనమండలి అధివేశనమునందున్నచో ఆ అధివేశనము నందును, అది అధివేశనములో లేనిచో అవ్యవహితానంతరమువచ్చు అధివేశనములో దాని ప్రతియొక సదనము సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధి పాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశములోగాని లేదా రెండు అనుక్రమ అధివేశనములలోగాని చేరియుండవచ్చును. దానిని అట్లు ఉంచిన అధివేశనముగాని, అవ్యవహితానంతరము వచ్చు అధివేశనముగాని ముగియు లోపల, శాసనమండలి యొక్క ప్రతి సదనము, ఆ నియమములో మార్పు చేయుటకు లేదా ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, అట్టి మార్పు లేక రద్దుకు అధిసూచింపబడిన తేదీ నుండి ఆ నియమము అట్టి మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగి ఉండును లేదా సందర్భానుసారముగ రద్దగును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వం చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

రద్దు.

27. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సింగిల్ విండో క్లియరెన్సు చట్టం, 2002ను ఇందుమూలంగా తెలంగాణ రాష్ట్రములో రద్దుపరచడమైనది.

## ఉద్దేశాలు – కారణాలు

తెలంగాణ రాష్ట్రములో ఏర్పాటు చేయబోయే ప్రతిపాదిత. పారిశ్రామిక యూనిట్లకు సమయకాలికంగా అనుమతులను ఇచ్చుటకు ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ సింగిల్ విండో క్లియరెన్స్ చట్టము, 2002ను రద్దు పరచడం ద్వారా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టీ ఎస్- ఐపాస్) బిల్లు, 2014ను ప్రవేశపెట్టుటకు, ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ సింగిల విండో క్లియరెన్స్‌ల చట్టము, 2002 స్థానములో తెలంగాణ రాష్ట్రములో పారిశ్రామిక అధీనబద్ధసంస్థల ఏర్పాటుకు అవసరమైన వివిధ లైసెన్సులు, అనుమతులు ( క్లియరెన్సులు) మరియు సర్టిఫికేట్లు జారీకైన ప్రక్రియను వేగవంతం చేయుట ద్వారా పారిశ్రామికాభివృద్ధిని సాధించడానికి మరియు పెట్టుబడిదారుకు అనువైన వాతావరణమును కూడ కల్పించడానికి, అందుకు సంబంధించిన లేక వాటి అనుషంగికమైన విషయములను నిబంధించుటకైన తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టీ ఎస్ - ఐపాస్) బిల్లు, 2014 .

"ప్రామాణీకమైన సింగిల్ విండో" నామ పరిభాషను ఒక ప్రత్యేకమైన తెలంగాణ గుర్తింపుతో ప్రతిస్థాపన చేయబడినది. రాష్ట్ర టీ ఎస్- ఐపాస్ కమిటీ, జిల్లా టీ ఎస్- ఐపాస్ కమిటీ, టీ ఎస్- ఐపాస్ క్రింద అనుమతులకైన హక్కుతో కూడినట్టి తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టీ ఎస్- ఐపాస్) బిల్లు, 2014ను "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సింగిల్ విండో క్లియరెన్స్ చట్టము, 2002" స్థానంలో ప్రతిస్థాపన చేయుటకు నిర్ణయించడమైనది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలు పరచుటకు ఉద్దేశించినది.

కె. చంద్రశేఖర్ రావు,
ముఖ్యమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1 (3), 3 (2), 4 (1) మరియు (2), 5 (1) మరియు (2), 7 (1), 8 (1), 11 (1), 12 (1) 13 (1), 17, 18, 19, 20 (2), 23, 24, 26 దానిలో నిర్దిష్టపరిచిన విషయాలకు సంబంధించి అధిసూచనలు/ ఉత్తర్వులు జారీచేయుటకు, నియమములు చేయుటకు, మరియు సాధారణముగా ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి. మరియు అట్లు చేయబడిన నియమములు లేక జారీచేయబడిన ఉత్తర్వులు, అధిసూచనలు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయాలకై ఉద్దేశించినవి. వాటిని రాష్ట్ర శాసన మండలి సమక్షంలో ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

ప్రదత్తశాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశింపబడినవి.

కె. చంద్రశేఖర్ రావు,
ముఖ్యమంత్రి.

## తెలంగాణ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక ప్రాజెక్టు ఆమోదము మరియు స్వీయ ధృవీకరణ పద్ధతి (టీ ఎస్- ఐపాస్) బిల్లు, 2014ను రాష్ట్ర శాసన మండలి ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానము యొక్క 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె. చంద్రశేఖర్ రావు,
ముఖ్యమంత్రి.

ఎస్. రాజ సదారామ్,
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed and Published by the Commissioner of Printing at Telangana Legislative Assembly Press, Hyderabad, 2014.